sakshieducation.com

*This Question Paper contains 2 Printed Pages.*

388

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part-A**.*

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 35***

**I. అవగాహన – ప్రతిస్పందన** **(15 మార్కులు)**

**1.** క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి. **5**

(అ) పదిరోజుల్లోగా రాకపోతే వాళ్ళకు మరణదండన తప్పదని హెచ్చరించాడు.

(ఆ) హనుమంతుడు ఈ వార్తను అన్ని దిక్కులకు వేగంగా పంపాడు.

(ఇ) సుగ్రీవుడు వివిధ ప్రాంతాలలో గల వానరవీరులను రావలసిందిగా చెప్పమని హనుమంతుణ్ణి ఆజ్ఞాపించాడు.

(ఈ) ఫలితంగా కోట్లమంది వానరయోధులు కిష్కింధకు చేరుకున్నారు.

(ఉ) సుగ్రీవుని ఆజ్ఞ అలాంటిది. దానికి తిరుగులేదు.

**2.** క్రింది పద్యం చదివి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

తలనుండు విషము ఫణికిని,
వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్
తల తోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషముగదరా సుమతీ!

**ప్రశ్నలు:**

(అ) పాముకి విషం ఎక్కడ ఉంటుంది?

(ఆ) తోకలో విషం దేనికి ఉంటుంది?



sakshieducation.com

sakshieducation.com



(ఇ) తల తోక యనక నిలువెల్ల విషం ఎవరికి ఉంటుంది?

(ఈ) ఈ పద్యానికి మకుటం ఏమిటి?

(ఉ) ఈ పద్యానికి శీర్షిక సూచించండి.

**3.** క్రింది గద్యాన్ని చదివి **ఐదు** ప్రశ్నలను తయారు చేయండి. **5**

ఆంధ్రుల రాజధాని అమరావతి చారిత్రకంగా, భౌగోళికంగా, పౌరాణిక పుణ్యస్థలంగా ప్రసిద్ధి చెందింది. ప్రథమాంధ్ర రాజులైన శాతవాహనుల రాజధానియైన 'ధరణికోట' గా ప్రసిద్ధి చెందింది. కృష్ణానదీ తీరంలో వెలసిన ఈ శైవ, బౌద్ధ తీర్థస్థలం గురించి 'స్కాంధ పురాణం'లో ప్రస్తావన ఉంది. ఇక్ష్వాకులు, పల్లవులు, తూర్పు చాళుక్యులు, తెలుగు చోళులు, కాకతీయులు, విజయనగర రాజులు ఈ నగరాన్ని పరిపాలించినట్లు శాసన ఆధారాలున్నాయి. 2006వ సంవత్సరంలో ప్రపంచ బౌద్ధ మతగురువు 'దలైలామా' ఆధ్వర్యంలో కాలచక్ర మహాసభలు జరిగాయి. ఇంగ్లండులోని బ్రిటీష్ మ్యూజియంలో 'అమరావతి శిల్పకళ' అనే పేరుతో ప్రత్యేక విభాగం ఉందంటే మన రాజధాని నగర విశిష్టత ప్రత్యేకమైనదే!

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (20 మార్కులు)

(అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. **2×2=4**

**4.** కైకేయి పాత్ర స్వభావాన్ని సంక్షిప్తంగా వ్రాయండి.

**5.** వాల్మీకి రామాయణాన్ని రచించడానికి స్ఫూర్తి కలిగించిన సంఘటన ఏది?

(ఆ) క్రింది ప్రశ్నకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానం వ్రాయండి. **1×6=6**

**6.** శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది?

(లేదా)

రామాయణం ద్వారా మనం తెలుసుకోవల్సిన అంశాలు ఏవి? ఎందుకు?

(ఇ) క్రింది వాటిలో ఏవేని **రెండు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. **2×5=10**

**7.** నాటితో పోలిస్తే నేటి వివాహ వేడుకల్లో వచ్చిన మార్పులు ఏమిటి? వీటి గురించి విమర్శనాత్మకంగా మీ స్నేహితునికి ఒక లేఖ రాయండి.

**8.** ప్రశాంతతకు, పచ్చదనానికి నిలయమైన పల్లెల గొప్పదనాన్ని వర్ణిస్తూ వ్యాసం వ్రాయండి.

**9.** 'స్వచ్ఛ భారత్' లో అందరూ పాల్గొనాలని కోరుతూ ఒక కరపత్రం తయారు చేయండి.



sakshieducation.com